విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

కోడిపందాలు, జూదాలు ఆడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర - ఏలూరు : సంక్రాంతి పండుగ సందర్భంగా చట్ట వ్యతిరేకమైన కోడిపందాలు , జూదం, గుండాట వంటి వాటిని పక్కన పెట్టి సాంప్ర య క్రీడల పట్ల ఆసక్తిని పెం చుకోవాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ కోరారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవ రైనా కోడిపందాలు, జూదం, గుండాట వంటి కార్యకలాపాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవన్నారు . సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యుల సమక్షంలో సంప్రదాయ పద్ధతిలో పండుగను జరుపుకోవాలని సూచించారు . చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు, అసాంఘిక జూద క్రీడలైన కోడి పందాల నిర్వహణకు బరులను సిద్ధం చేయడం, పేకాట, గుండాట, లాటరీ వంటి క్రీడలకు పాల్పడినా, నిర్వహించినా, నిర్వహించే వారికి సహకరించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా ఇటువంటి చట్ట వ్యతిరేక జూద కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే సమీప సంబంధిత అధికారులకు, పోలీస్ అధికారులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణకు సర్వం సన్నద్ధం

- జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర - ఏలూరు : ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూపు-1 స్క్రీనింగ్ పరీక్షలను ఆదివారం నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. అత్యంత ప్రాముఖ్యత ఉన్న ఈ పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. ఈ పరీక్షలకు 3,106 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారని ఇందుకు జిల్లా కేంద్రంలో 6 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం గం.10నుంచి మధ్యాహ్నంగం. 12.00 వరకు పేపరు-1 తిరిగి మధ్యాహ్నం గం.2నుంచి సాయంత్రం గం.4 వరకు పేపరు-2 పరీక్ష నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

ఇంటి నిర్మాణాల్లో సమస్యలు అధికారుల దృష్టికి తేవాలి

విశాలాంధ్ర- ముదినేపల్లి : ఇంటి నిర్మాణాల్లో సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య అన్నారు. మండలంలోని పెదపాలపర్రు ఇండ్ల లే అవుట్ వద్ద లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి జగన్ అర్హత గల ప్రతి పేదవాని సొంతింటి కల నెరవేర్చడానికి స్థలాలు పంపిణీ చేసి ఇండ్లు నిర్మించుకునేందుకు చేసిన సౌకర్యాలు లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణం వేగవంతం చేసేందుకు తమ సమస్యలు అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె శ్రీనివాస్ , ఎంపీడీవో పి.మల్లేశ్వరి, హౌసింగ్, పిఆర్ ఎఇ లు ఎలమంచిలి శేషగిరిరావు, గొల్లు శ్రీనివాస్, డి ఆర్ డి ఎ ఎపిఎంఓ బత్తిన సత్యనారాయణ , లబ్ధిదారులు పాల్గొన్నారు.

కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - ఆకివీడు: కోడి పందాలు నిర్వహించినా, ఆడినా కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎస్ఐ రాజారెడ్డి హెచ్చరించారు. దుంపగడప గ్రామ సచివాలయంలో శనివారం సంక్రాంతి సందర్భంగా ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత కోడిపందాలు, జూదం ఆడ వద్దని సూచించారు. పోలీస్ కేసుల్లో ఇరుక్కుని ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలని తరిమికొట్టి ఆనందకరమైన సంక్రాంతిని కుటుంబ సభ్యులతో జరుపుకోవాలన్నారు.సంక్రాంతి లో యువత క్రీడలపై ఎక్కువగా మక్కువ చూపించాలని, క్రీడారంగం కోటాలో ఉద్యోగాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో దుంపగడప గ్రామ సర్పంచ్ ముద్దే విశ్వేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గోనె సంచులు, లారీలు సరఫరా

విశాలాంధ్ర - లింగపాలెం : లింగపాలెం మండలానికి శనివారం మరో పది వేల గోనె సంచులను రైతులకు సరఫరా చేశారు. దీంతో వరుసగా మూడు రోజుల నుంచి 30 వేల గోనె సంచులు మండలానికి వచ్చాయి. వీటితోపాటు నాలుగు లారీలను అధికారులు పంపారు. ఇవికాక రైతులు కొందరు లారీలు, ట్రాక్టర్లను ప్రైవేటుగా పెట్టుకుని ధాన్యాన్ని ఎగుమతి చేశారు. ఒక్క రోజులో 200 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లర్లకు పంపే ఏర్పాట్లు చేశామని మండల వ్యవసాయ శాఖాధికారి మురళీకృష్ణ తెలిపారు. వరుసగా సంచులు సరఫరా చేస్తుండటంతో రైతులు సంతృప్తి చెందుతున్నారు. వచ్చిన సంచులను అవసరమైన గ్రామాలలోని రైతులకు పంపుతున్నామని మండల వ్యవసాయశాఖాధికారి వివరించారు.

జూద క్రీడలను అరికట్టేందుకు చర్యలు

విశాలాంధ్ర - లింగపాలెం : సంక్రాంతికి జూద క్రీడలు అరికట్టేందుకు మేజరు పంచాయతీ ధర్మాజీగూడెంలో సచివాలయ సిబ్బంది చర్యలు చేపట్టారు. గ్రామంలో కోడి పందేలు, జూదాలు నిరోధించేందుకు సిబ్బంది అంతా కలిసి కార్యాచరణ రూపొందించారు. గ్రామంలో క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రజలను జూద క్రీడలవైపు వెళ్ళకుండా వినోద కార్యక్రమాలు, క్రీడల వైపు ఆకర్షితులయ్యేలా అవగాహన కల్పించేందుకు సమీక్ష చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ, సంక్షేమ సహాయకులు ఆనంద్, వైస్ ఎంపీపీ మట్టా సురేష్, సచివాలయ పోలీసులు సౌజన్య, కృష్ణవేణి, పలు శాఖల సహాయకులు పవన్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జూదాలు వద్దు.. సాంప్రదాయ క్రీడలు ముద్దు

విశాలాంధ్ర-ఉంగుటూరు : సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలు, పేకాట వంటి జూదాలకు పాల్పడకుండా సాంప్రదాయ ఆటలపై దృష్టి సారించాలని ఉంగుటూరు తహశీల్దారు ఎవి రమణరావు అన్నారు. శనివారం ఉంగుటూరు మండలం అక్కపల్లి గోకవరం, చేబ్రోలు గ్రామాల్లో తహశీల్దారు ఎవి రమణరావు, స్పెషల్ ఆఫీసరు రమణ, సిఐ ఎంవి సుభాష్, ఎస్సై కె. స్వామి ఆధ్వర్యంలో అవగాహన సమావేశం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు గ్రామ సర్పంచ్ రాందే లక్ష్మీసునీత, అక్కుపల్లి గోకవరం సర్పంచ్ మిద్దె సత్యవతి వెంకటేశ్వరరావు, ఎంపిటిసి దేవదాసు విజయనిర్మల, ఇంచార్జి ఎంపిడిఓ ఆంజనేయబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దారు రమణరావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంలో కోడి పందాలు, పేకాట వంటి జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతి నిధులు, ప్రజలు, క్రీడా, ముగ్గుల పోటీలను నిర్వహించి కోడిపందాలు, జూదం వంటి వాటికి ముఖ్యంగా యువతను దూరంగా ఉంచాలని ఆయన కోరారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మున్సిపల్ కమిషనర్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేసి,మున్సిపల్ కార్మికులకు ఉన్న పలు సమస్యలపై చర్చించారు. అనంతరం కృష్ణ చైతన్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఈఎస్ఐ, నిమిత్తం కార్మికుల జీతంలో నగదు మినహాయిస్తున్నారని, కార్డులు మాత్రం ఇవ్వడం లేదని అన్నారు. పి.ఎఫ్ ఖాతాకు సంబంధించి పుట్టినతేదీని సరిచేసి అన్ని సరిగా ఉన్న కార్మికులకు 4 ఖాతాలుగా ఒక్కటిగా మార్పు చేయాలన్నారు. కార్మికులకు ఇవ్వాల్సిన 15 క్యాజువల్ లీవ్ లను ఇవ్వకుండా 12 మాత్రమే ఇస్తున్నారని ,ఆ మిగిలిన మూడు క్యాజువల్ లీవ్ లను కూడా ఇవ్వాలని కోరారు. పదవీ విరమణ చేసిన నలుగురు కార్మికులకు అందవలసిన బెనిఫిట్స్ ఇప్పటివరకు చెల్లించలేదని, వారికి వెంటనే పి.ఎఫ్.డబ్బు చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు. మరణించిన కార్మికులకు అందాల్సిన బెనిఫిట్స్ వెంటనే అందచేసి, చని పోయిన వారి కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. కార్మికుల సమస్య లను విన్న కమీషనర్ భవానీ ప్రసాద్ సానుకూలంగా స్పందించినట్లు కృష్ణ చైతన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జే.వి.రమణ రాజు,మండల కౌన్సిల్ సభ్యుడు పి.బాలకృష్ణ,స్థానిక మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి)అధ్యక్ష కార్యదర్శులు కొత్తూరి నాగేశ్వర రావు, కునపాముల విఘ్నేష్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వ విఫలం

విశాలాంధ్ర-ఏలూరు: మహిళలకు రక్షణ కల్పించడంలో ముఖ్యమంత్రి జగన్ విఫలం చెందారని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మీ ఇందిర విమర్శించారు. కొండ్రుప్రోలు గ్రామానికి చెందిన మాణిక్యం అనే యువతితో,పాటు ఆమె తల్లీ, సోదరిపై విచక్షణా రహితంగా అదే గ్రామానికి చెందిన గాజులపాటి కళ్యాణ్ దాడిచేయడాన్ని మహిళా సమాఖ్య ఏలూరు కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మీ ఇందిర ఖండించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబాన్ని మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ కొండేటి బేబీ, ఇందిర పరామర్శించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దిశా పోలీస్ స్టేషన్లు, దిశా యాప్ లు ఏర్పాటు చేశామని చెబుతున్నా ,రాష్ట్రంలో మహిళలపై దాడులు అంతకంతకూ పెరిగిపోతున్నాయని అన్నారు. ప్రభుత్వం మాటలకు, చేతలకు పొంతన లేకుండా పోయిందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే మహిళలకు రక్షణ కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని, మహిళలపై దాడి చేసిన వారిని ఖటినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.జిల్లా కన్వీనర్ కొండేటి బేబి మాట్లాడుతూ మహిళలపై రోజు రోజుకు దాడులు, లైంగిక వేదింపులు పెరిగిపోతుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. మహిళలపై దాడి చేసిన వెంటనే నిందితులను కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం దర్యాప్తు వేగంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ.డబ్ల్యూ నగర కోశాధికారి మావూరి విజయ, కొల్లూరి సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

కూలీల జీతాలు ఎప్పటికి ఇస్తారు

- రూ.28 లక్షలు ఏమైనట్టు

విశాలాంధ్ర - చాట్రాయి : చనుబండ చెత్త సంపద తయారీ కేంద్రంలో 39 నెలలపాటు కేంద్రంలో పనులు చేయించుకుని జీతాలు ఇవ్వకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో వారు నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద దీక్ష ప్రారంభించిన విషయం తెలిసినదే. చాట్రాయి మండలం చనుబండ పంచాయతీలో గత ప్రభుత్వ హయాంలో చెత్త సంపద తయారీ కేంద్రంలో ఆనాటి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పీవీఎస్ నాగేశ్వరరావు విధులు నిర్వహిస్తున్న సందర్భంలో ఒక్కొక్కరికీ నెలకు రూ.6వేల చొప్పున కార్మికులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వారితో పనులు చేయించుకున్నారు కరోనాకాలంలో పంచాయతీ పనులు కూడా చేయించుకున్నారు. తదనంతర కాలంలో వారికి చెప్పకుండా వారిని విధుల నుంచి తొలగించారు. వారికి ఇవ్వాల్సిన జీతాలు ఇవ్వడం లేదని అనేక సందర్భాల్లో వారు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందనలో ఫిర్యాదు చేశారు. గత సంవత్సరం అక్టోబర్ నెలలో జిల్లా పంచాయతీ అధికారి విచారణకు వచ్చారు. మోసం జరిగినట్లు గుర్తించారు.నిధులు మొత్తం మార్చినట్లు వెలుగుచూసింది. ఆతరువాత విచారణ అధికారి ప్లేట్ ఫిరాయించినట్లు తెలిసింది. అప్పట్లో పెద్ద మొత్తంలో వేలాది రూపాయల వారికి మామూలు ముట్టజెప్పారని వదంతులు వినవచ్చాయి. ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో బాధితులు నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద దీక్షను ప్రారంభించారు. వారికి జనసేన సిపిఐ, సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

28 లక్షల నిధులు ఏమైనట్లు : చాట్రాయి మండలంలోని చెత్త సంపద తయారీ కేంద్రాల్లో నియమించిన 80 మంది క్లాత్ మిత్రాలకు ఒక్కొక్కరికి నెలకు రూ.6వేల చొప్పున ఆరు నెలల కాలానికి రూ.28 లక్షల పైగా నిధులు వచ్చినట్లు తెలుస్తోంది. ఆ నిధులు ఏమైపోయాయి అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఎవరు మార్చుకొని తినేశారు అని పలువురు చర్చించుకుంటున్నారు.

జై జవాన్ జై కిసాన్ నినాదాన్ని అమలులో ఉంచండి

విశాలాంధ్ర - ఉండి : జై జవాన్ జై కిసాన్ అనే నినాదాన్ని అమలులో ఉంచుతూ రైతన్నలను ఆదుకోవాలని ఉండి మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు ప్రభుత్వాన్ని కోరారు. ఉండి నియోజకవర్గం లోని పలు గ్రామాలలో శనివారం రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శివరామరాజు మాట్లాడుతూ జై జవాన్ అంటే దేశానికి రక్షణ కల్పించే వారిని జై కిసాన్ అంటే అందరికీ కడుపునిండా అన్నం పెట్టే వారిని వారన్నారు. అటువంటి రైతన్న ఈరోజు కంటతడి పెడుతున్నాడని అన్నారు. పండించే పంటకు గిట్టుబాటు ధర లేక పెట్టుబడులు ఎక్కువై గిట్టుబాటు తగ్గుతుందని రైతన్నలు ఆవేదన చెందుతున్నారన్నారు. రైతన్న లకు అండగా ప్రభుత్వం నిలవాలని సబ్సిడీపై విత్తనాలు ఎరువులు, పురుగు మందులు మొదలగునివి అందించి రైతు పండించే పంటకు ప్రభుత్వమే కొనుగోలు చేసి తక్షణమే రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పొత్తూరి వెంకటేశ్వరరాజు, దూసనపూడి రాంబాబు రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతు అవగాహన సదస్సు

విశాలాంధ్ర- ఉండి : ఉండి మండలం ఉప్పులూరు గ్రామం రైతు భరోసా కేంద్రం వద్ద ఆత్మ వారి సౌజన్యంతో వరిలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు కె ఎస్ ఎస్ శ్రీనివాస్, డి ఆర్ సి ఏ ఓ కాళీమాత హాజరై రైతులకు పురుగుమందులు వాడకం వరి పై తెగుళ్ల నీటి యాజమాన్య పద్ధతులపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి సంధ్య గ్రామ సర్పంచ్ యర్ర దుర్గారావు, ఎంపీటీసీ నిమ్మన కేశవ్ కుమార్ గ్రామ వ్యవసాయ సంచాలకులు ఎం. మహేంద్ర, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర- పెంటపాడు : పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. పంచాయతీ కార్మికులకు 2022 మార్చి నుండి పెరిగిన జీతాలు వెంటనే అమలు చెయ్యాలని, అప్పటినుండి జీతాల బకాయిలు చెల్లించాలని, యూనిఫారం, కొబ్బరినూనె, సబ్బులు, చెప్పులు, నాణ్యమైన పనిముట్లు ఇవ్వాలని, గ్లౌజులు, మాస్కులు ఇవ్వాలని యూనియన్ నాయకులు కోరారు. పెరిగిన పనిభారం రీత్యా సిబ్బంది సంఖ్యను పెంచాలని యూనియన్ నాయకులు కోరారు.పెంచిన జీతాలను జనవరిలో ఇస్తామని, మార్చిలో పెరిగిన జీతాల బకాయిలు చెల్లిస్తామని, బకాయిఉన్న నెలజీతం వెంటనే ఇస్తామని , మిగిలిన సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని పంచాయతీ కార్యదర్శి సి.హెచ్.అనిల్ కుమార్ హామీ ఇచ్చారు. కార్యక్రమానికి మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కళింగ లక్ష్మణరావు, ఏఐటీయూసీ నాయకుడు బడబళ్ళ లక్ష్మీనారాయణ, యూనియన్ నాయకులు కోనా సుబ్బారావు, బవిరిసెట్టి, లక్ష్మి, మంగ, రాజు, సూర్యారావు తదితరులు నాయకత్వం వహించారు. పంచాయతీ కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వంట ఏజెన్సీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఏఐటీయూసీ డిమాండ్

విశాలాంధ్ర- నూజివీడు టౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే మధ్యాహ్నం భోజన కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా అధ్యక్షులు చాట్ల పుల్లారావు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన వంట ఏజెన్సీలకు పెరిగిన ధరల అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలన్నారు. కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలన్నారు. పిఎఫ్ , ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. నియోజకవర్గ కార్యదర్శి సిహెచ్ రమాదేవి మాట్లాడుతూ కార్మికులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా సౌకర్య కల్పించాలని, సబ్సిడీకి గ్యాస్ సరఫరా చేయాలన్నారు. నాడు నేడు పథకం కింద వంట షెడ్లను నిర్మించాలని వంట పాత్రలు అందించాలని , రాజకీయ వేధింపులు ఆపాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఏఓకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో తహిరున్నీసా, ముల్లంగి సుబ్బమ్మ ,అంజమ్మ, ఏసమ్మ,సామ్రాజ్యం వెంకటేశ్వరమ్మ, రాణి తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితుల సమస్యలు పట్టని ప్రభుత్వం

విశాలాంధ్ర - వేలేరుపాడు : పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా సర్వం కోల్పోతున్న నిర్వాసితుల సమస్యలు ప్రభుత్వం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నదని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భూదేవిపేటలో మండల కార్యదర్శి బాడిశ రాము అధ్యక్షతన వారి ఇంటి వద్ద శనివారం ఏర్పాటుచేసిన కార్యదర్శి వర్గ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్వాసితుల కుటుంబాలకు ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోతున్న కుటుంబాలకు ప్యాకేజీలు ఇవ్వకుండా అనేక ఏళ్లుగా నాన్చుడి ధోరణితో వారి జీవితాలతో చెలగాటమాడుతున్నదని దుయ్య బట్టారు. కనీస వసతులు లేక ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోక నిర్వాసిత కుటుంబాలు నలిగిపోతున్నాయని వాపోయారు. రాష్ట్రానికి వెన్నుముకైన ప్రాజెక్టుకు సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులు పరదాలతో నేటికీ జీవించాల్సిన పరిస్థితి ప్రభుత్వం కల్పించడం చాలా దారుణమన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, కారం దారయ్య, పిట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మి చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-టి.నరసాపురం: మక్కినవారి గూడెం గ్రామంలో గల జమ్మి చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వైఎస్సార్ సిపి నాయకులు పిన్నమనేని మురళి,తుమ్మూరి శ్రీనివాసరెడ్డి, సిహెచ్ దుర్గా ప్రసాద్ జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబును విజయవాడలో కలిసి వినతి పత్రం అందజేసిట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జమ్మి చెరువు 110 ఎకరాల విస్తీర్ణంతో మూడు వేల ఎకరాల ఆయుకట్టు కలిగి వుంది.2018 కురిసిన భారీ వర్షాలకు చెరువు కళింగ పూర్తిగా ధ్వంసమైంది. చెరువులో నీటి నిల్వలు లేకపోవడం వలన ఆయుకట్టు రైతుల పంటలు ఎండిపోతున్నాయి.చెరువుకు సరిహద్దున గల మర్రి గూడెం, బండివారిగూడెం, టి నరసాపురం పంచాయతీలలో భూగర్భ జల నీటి మట్టం తగ్గింది. వెంటనే జమ్మి చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వారు కోరగా మంత్రి నిధులు మంజూరు చేయడానికి హామీ ఇచ్చినట్లుగా తెలిపారు.

రంగస్థలంలో సభ ఏర్పాట్ల పరిశీలన

విశాలాంధ్ర-ఉంగుటూరు: శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో సభ ఏర్పాట్లు ను జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ శనివారం పరిశీలించారు. సభ్యులు కోన తాతారావు ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివ శంకర్ , ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు తో పాటు ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి గ్రౌండ్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడు పత్స మట్ల ధర్మరాజు పాల్గొన్నారు.

గ్రూప్ 1 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర - భీమవరం : భీమవరంలో నిర్వహించనున్న గ్రూప్-1 పోటీ పరీక్షలకు ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేసినట్టు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం నిర్వ హించనున్న గ్రూప్-1 పరీక్ష లకు భీమవరం పట్టణంలోని వివిధ కళాశాలలలో 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జిల్లాలో నిర్వహించే గ్రూప్-1 పరీక్షలకు 4,063 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టిక్కెట్ తో పాటు ప్రభుత్వం గుర్తించిన ఏదైనా ఒక ఒరిజినల్ ఫొటో గుర్తింపుకార్డును వెంట తీసుకురావాలన్నారు. 10 పరీక్ష కేంద్రాలకు పది మంది లైజనింగ్ అధికారులను, 10 మంది ముఖ్య పర్యవేక్షకులను నియమించినట్టు తెలిపారు.

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర -కైకలూరు : యువత సాంప్రదాయ క్రీడల పేరిట దుర్వ్యసనాల బారిన పడకుండా వారి దృష్టిని క్రీడల వైపు మళ్ళించి గ్రామీణ క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశంతో వాలీబాల్ పోటీలను ఏర్పాటు చేసిన కైకలూరు రూరల్ పోలీస్ వారిని అభినందిస్తున్నానని కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు అన్నారు. కైకలూరు మండలం ఆలపాడు గ్రామంలో కైకలూరు రూరల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు జరపనున్న నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సాంప్రదాయాన్ని ప్రతిబింబించే అతి పెద్ద పండుగ సంక్రాంతి అని యువతను ప్రోత్సహించే క్రమంలో వారిలో క్రీడాశక్తిని వెలికి తీయడానికి క్రీడలు దోహదం చేస్తాయని అన్నారు. క్రీడల వలన మానసిక ఉల్లాసంతో పాటుగా శారీరక దారుఢ్యం లభిస్తుందని క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు క్రీడా స్పూర్తితో వ్యవహరించి పోటీలను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, కైకలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు దండే పుష్పలత, రూరల్ సీఐ వైవివిఎల్ నాయుడు, టౌన్ సిఐ నాగరాజు, రూరల్ ఎస్సై చల్లా కృష్ణ పోలీసు సిబ్బంది, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

విశాలాంధ్ర - నరసాపురం : ముఖ్య మంత్రి జగన్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. శనివారం లక్ష్మేశ్వరం గ్రామంలో రూ. 20 కోట్లతో లక్ష్మేశ్వరం నుండి పెదమైనవాని లంక బి టి రహ దారికి శంకుస్థాపన, రూ. 3 కోట్లతో నరసాపురం నుండి కత్రిం శెట్టి వారిపాలెం బి టి రాహదారికి శంకుస్థాపన తో పాటు పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, మెరుగు. నాగార్జున, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విఫ్, శాసనసభ్యులు ముదునూరి ప్రసాద రాజు, జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్ లతో కలసి జోగి రమేష్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి కలెక్టరు జెవి మురళి, రాష్ట్ర కనీస వేతనాలు సలహా కమిటీ చైర్మన్ బర్రి లీలా,యంబిసి చైర్మన్ పెంద్ర. వీరన్న, డి సి యం యస్ చైర్మన్ వేంద్ర.వెంకట స్వామి , పురపాలక సంఘం చైర్పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ, ఏయంసి చైర్మన్ గుబ్బల రాధా కృష్ణ, జెడ్ పి టి సి సభ్యులు బొక్కా రాధాకృష్ణ, తిరుమాని బాపూజీ,యం పి పి మైలాబత్తుల సోనీ, మాజీ అప్కాబ్ చైర్మన్ అంద్రాజు చల్లా రావు, జిల్లా ,డివిజన్ , మండల స్థాయి అధికారులు, గ్రామ ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర - భీమడోలు : పారదర్శకంగా పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని పుప్పాల వాసు బాబు అన్నారు. భీమడోలు సంత మార్కెట్ , మూడు గుళ్ల వద్ద లబ్ధిదారులకు నూతన పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందచేస్తున్నామన్నారు. వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ వచ్చిన తర్వాత పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేసి ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు అందజేసి అవినీతి రహిత పాలన చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రజా రంజక పాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మగుంట రంగా భవాని, భీమడోలు సర్పంచ్ పాము సునీత మాన్సింగ్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఇంజేటి నీలిమ, రాయపాటి సత్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలలో విద్యార్థినిల ప్రతిభ

విశాలాంధ్ర - కలిదిండి : రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఆటల పోటీలలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినిలు విశేష ప్రతిభ కనబరిచారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు గెలుపొందిన రన్నర్స్ ట్రోఫీని విద్యార్థినిలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 3న విశాఖ జిల్లాలో చోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో కలిదిండి విద్యార్థినిలు రన్నర్స్ గా గెలవడం గర్వకారణం అన్నారు. గరికముక్కుల కోటేశ్వరమ్మ, కామన ఉమామహేశ్వరి రన్నర్స్‌గా గెలుపొంది కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చారన్నారు. బాల్ బ్యాడ్మింటన్ లో శిక్షణ ఇచ్చిన కోచ్ మాదెం రాంబాబు ను అభినందించారు. విజేతలైన ఇరువురికి ట్రోఫీ అందజేశారు. ఇరువురి విద్యార్థినిలను కళాశాల ప్రిన్సిపల్ జి. త్రినాథ్, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు తిరుమాని రమేష్, గద్దె ఆనంద్ కుమార్, సర్పంచి మసిముక్కు మారుతి ప్రసన్న, ఏఎంసి వైస్ చైర్మన్ పాము రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

కోడి పందాల బరులను నిర్వహిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - ఆగిరిపల్లి : మండలంలోని నెక్కలం గొల్లగూడెం గ్రామం వద్ద కోడిపందాల కోసం ఏర్పాటుచేసిన బరులను గుర్తించి ఉన్నతాధి కారుల సూచన ప్రకారం నూజివీడు సీఐ అంకబాబు, ఆగిరిపల్లి ఎస్ఐ చంటిబాబు, రెవిన్యూ సిబ్బంది మహిళా పోలీసులతో బరులు ధ్వంసం చేశారు. బరుల నిర్వాహకులకు ముందస్తు బైండ్ ఓవర్ చేసి చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

CHANGE OF NAME

I, TANGUTURI SIVA VENKATA RAM MOHAN (New Name), S/o SIVA RAMA BRAHMAM, Previously Called TANGUTURI S V RAM MOHAN RAO (Old Name), R/o D. No.22-13-20, 2nd Floor, Venkaya Naidu Street, Bhimavaram, Bhimavaram Mandal, W.G.Dt., Pin-534201. Now Changed my Name from TANGUTURI S V RAM MOHAN RAO (Old Name) to TANGUTURI SIVA VENKATA RAM MOHAN (New Name). Today onwards Use my New Name for all further Transactions.

ఒరిజినల్ లింకు డాక్యుమెంటు పోయినది

చిటకన భాస్కరరావు, S/o. అర్జునుడు, D.No:26-13-11, దాసుల వారి స్ట్రీట్, బలుసుమూడి, భీమవరం-2, భీమవరం(మం), ప॥గో॥జిల్లా.,

ది.05-01-2023వ తేదీన మధ్యాహ్నం 1 గం॥కు నా యొక్క ఒరిజినల్ ఒరిజినల్ లింకు డాక్యుమెంటును జిరాక్స్ తీయునిమిత్తం మా ఇంటి నుండి భీమవరం తాలూకా ఆఫీస్ సెంటరుకు వెళ్లగా ది.01-08-2014వ తేదీన జారీ చేసిన నా యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంటు నెం.:5589/2014 భీమవరం తాలూకా ఆఫీస్ సెంటర్ వద్ద పోయినది. ఎంత వెతికినా నా యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంటు కనిపించలేదు. దయచేసి నా యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంటు దొరికిన వారు క్రింద అడ్రసులో అందచేయగలరు.

చిటకన భాస్కరరావు, S/o. అర్జునుడు, D.No:26-13-11, దాసుల వారి స్ట్రీట్, బలుసుమూడి, భీమవరం-2, భీమవరం(మం), ప॥గో॥జిల్లా.,

యువగళం పాదయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 27వ తేదీ నుండి ప్రారంభిస్తున్న యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని బిసి సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ సుభాని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్ లో కార్యాలయం వద్ద జరిగిన శిక్షణ తరగతులకు పోలవరం నియోజకవర్గం నుండి తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు గన్నిన సురేంద్రనాథ్ చౌదరి, షేక్ సుభాని పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నామని, జగన్మోహన్ రెడ్డి పాలనలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న నిరుద్యోగ యువత భవిష్యత్తు కోసం బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండడం కోసం, రైతు శ్రేయస్సు కోసం, యువ గళం పేరుతో 400 రోజులు, 4000 కిలోమీటర్లు లోకేష్ ప్రారంభిస్తున్న పాదయాత్రకు టిడిపి నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాదయాత్రలో పాల్గొనాలని సుభాని తెలిపారు.

ఐఎన్‌టిఎస్ఓ లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర - ఏలూరు : 2022 నవంబర్ 10న విద్యార్థులకు నిర్వహించిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ పరీక్షలలో స్థానిక బాలాజీ నగర్ శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు సత్తా చాటారని ప్రిన్సిపాల్ మంత్రి సత్యనారాయణ తెలిపారు. 165 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి రెండవ దశకు అర్హత సాధించారన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో మంత్రి సత్యనారాయణ మాట్లాడుతూ ఒలింపియాడ్ లో రారాజు శ్రీచైతన్య అన్నారు. విద్యార్థులు మరెన్నో విజయాలు సాధించాలని అభినందించి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో డీఎన్ సుధాకర్, ప్రైమరీ ఇన్చార్జి స్వాతి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జి జ్యోతి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రికి డాక్టర్లు మంచి పేరు తేవాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర -కైకలూరు : మీ దగ్గరికి వచ్చిన రోగులను చిరునవ్వుతో పలకరించి వారికి ధైర్యం చెబితే అదే సగం అనారోగ్యాలను దూరం చేస్తుందని ఆ దిశగా వైద్యులు, వైద్య సిబ్బంది పనిచేసే ఆసుపత్రికి మంచి పేరు తేవాలని కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు కైకలూరు సి హెచ్ సి వైద్యులు, సిబ్బందిని ఉద్దేశించి అన్నారు. శనివారం కైకలూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కైకలూరు సిహెచ్ సి లో చాలావరకు స్పెషలిస్ట్ వైద్యులు నియామకం జరిగిందని వైద్యం అందించడంలో వారు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఆసుపత్రికి మంచి పేరు తేవాలని అన్నారు. నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో ఉన్న ఆసుపత్రి గనుక నిత్యం వందల సంఖ్యలో పేదలు తమ ఆసుపత్రి అవసరాలకు వస్తుంటారని వారికి ఇక్కడ మంచి వైద్యం దొరుకుతుందని నమ్మకం కలిగించవలసిన బాధ్యత ఆసుపత్రి సూపర్నెంట్ మరియు వైద్యులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ రాంబాబు, ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్,సర్పంచ్ డిఎం నవరత్నకుమారి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మీగడ వెంకట కృష్ణారావు, దూలం వీర శ్యామ్ ఫణి కుమార్,నాయకులు బట్రాజు శివాజీ,నిమ్మల సాయి, ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

బాదంపూడి హైస్కూల్ కు పూర్వ విద్యార్థుల విరాళం

విశాలాంధ్ర-ఉంగుటూరు : ఉంగుటూరు మండలం బాదంపూడి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎమ్. భాస్కర్ రావుకి 86-87 టెన్త్ బ్యాచ్ వారు తాము చదివిన హైస్కూల్ అభివృద్ధికి అరవై వేల రూపాయలు శనివారం పూర్వ విద్యార్థులు అల్లు శ్రీను, కప్పల శ్రీను చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాంబాబు మాష్టారు పాల్గొన్నారు. హై స్కూల్ అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ఇవ్వడం అభినందనీయమని ప్రజాప్రతినిధులు అధికారులు గ్రామస్తులు పేర్కొన్నారు.

ఇదేంకర్మ మన రాష్ట్రానికి

విశాలాంధ్ర -భీమవరం: గ్యాస్, విద్యుత్, ఇతర నిత్యావర ధరలు పెంపు, పించన్లు రద్దుతో పేద ప్రజలు అవస్థలు పెడ్తూ ఇదే ఖర్మ మన రాష్ట్రానికి అంటున్నారని టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు విమర్శించారు. శనివారం టిడిపి శ్రేణులు అంబెద్కర్ లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించి పేదల బాధలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలతో ప్రజల జీవన ప్రమాణాలు పాతాళానికి పడిపోయాయని పేదలందరు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అంటున్నారని విమర్శించారు. కార్యక్రమంలో భాగంగా టిడిపి శ్రేణులు ప్రజలెదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు ఎద్దు ఏసుపాదం, క్లష్టర్ నాయకులు మాత సురేష్ బాబు, పోతుల బాబురావు, టిడిపి నాయకులు నాయకులు తమ్మినీడి నాగేశ్వరరావు, గంట త్రిమూర్తులు, మద్దుల రాము, చిలుకూరి రామకృష్ణచౌదరి తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆలోచనలు అద్భుత ఆవిష్కరణలకు మూలం కావాలి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: శ్రీవాసవి ఇంజనీరింగ్ కళాశాల లోని కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 24 గంటల హకథాన్ ను శుక్రవారం నుండి శనివారం వరకు నిర్వహించారు. కలశాల అడ్మినిస్ట్రేషన్, ఈ- ఎడ్యుకేషన్, హెల్త్ కేర్, హాస్పిటాలిటీ, ట్రాన్స్ పోర్ట్, సోషల్ నెట్ వర్క్ తదితర అంశాలలో ఎదురయ్యే సవాళ్ళు

ఏమిటి సాంకేతికత ద్వారా వాటి పరిష్కారానికి ఏం చేయొచ్చు అన్న దానిపై విద్యార్థులకు పోటీని నిర్వహించారు. ఈ 24 గంటల హాకథాన్ లో శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాల తో పాటు మిగిలిన కళాశాలల నుండి 79 టీమ్ లు పాల్గొనగా మొదటి రోజు ముగిసే సరికి 30 టీమ్ లు ఎలిమినేట్ అవగా మిగిలిన టీమ్ ల నుండి మొదటి 10 స్థానాలలో నిలిచిన వాటిని ప్రాజెక్ట్ ప్రెజెంటేషన్ కు అనుమతించారు. వాటిలో నుండి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన వాటికి వరుసగా రూ.10 వేలు, రూ.6వేలు రూ.4వేల చొప్పున నగదు బహుమతి, ప్రశంసా పత్రాలను అందజేశారు. మొదటి బహుమతిని ద్వితీయ సంవత్సరం సి ఎస్ టీ, సి ఎస్ సి లకు చెందిన పి. ప్రణీత, ఎన్.హారివైష్ణవి, కె.అనూష, బి సుజన, ఎన్.సాయి దేవి లతో కూడిన టీమ్ గెలుచుకోగా, తృతీయ సంవత్సరం సి ఎస్ సి కు చెందిన కే. వెంకట శ్రీమౌనిక, ముత్త హర్షిత, ఎం.కె.పట్టాభి రామారావు, సి హెచ్.వి.భద్ర గుప్త, కే సుబ్బారావు లతో కూడిన ద్వితీయ బహుమతిని గెలుచుకుంది. తృతీయ బహుమతిని కళాశాలకు చెందిన సిఎఐ బ్రాంచి విద్యార్థులు గెలుచుకోగా కన్సోలేషన్ బహుమతిని ఇతర విద్యార్థులు గెలుచుకున్నారు. కళాశాలలో శనివారం సాయంత్రం నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల పాలక వర్గ అధ్యక్ష కార్యదర్శులు గ్రంధి సత్య నారాయణ, చలంచర్ల సుబ్బారావులు పోటీలో పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ ఇలాంటి సాంకేతిక అభివృద్ధి పోటీలలో పాల్గొనడం ద్వారా మీ ఆలోచనలను ఆవిష్కరణల దిశగా మార్చుకునే అవకాశం ఉంటుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నాకర్ రావు, టెక్నికల్ డైరెక్టర్ చెక్కా అప్పారావు, ప్రధాన కో ఆర్డినేటర్ డాక్టర్ రాజా రమేష్, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా.జయ కుమారి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో హకథాన్ కో ఆర్డినేటర్లుగా వ్యవహరించిన అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - నరసాపురం : పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. శనివారం నరసాపురం మండలం లక్ష్మనేశ్వరం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం నరసాపురం నియోజకవర్గం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి జోగి రమేష్ విచ్చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ముదునూరి ప్రసాదరాజు 146 రోజులు గడపగడపకు కార్యక్రమంలో ప్రతి సచివాలయం నకు, ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు ప్రజలు విన్నవించిన సమస్యలను పరిష్కరించడంలో ముందున్నారని అన్నారు. జిల్లా జాయింటు కలెక్టరు జెవి మురళి మాట్లాడుతూ ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడం కోసం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వ చీఫ్ విఫ్, శాసన సభ్యులు ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ నరసాపురం నియోజకవర్గంలో రూ.23 కోట్లతో రెండు మెయిన్ రోడ్లకు శంకుస్థాపన చేయడం, రూ.4 కోట్ల 50 లక్షలతో మంచినీటి పథకానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాలు సలహా కమిటీ చైర్మన్ బర్రి లీలా,యం బి సి చైర్మన్ పెంద్ర వీరన్న, డి సి యం యస్ చైర్మన్ వేంద్ర వెంకట స్వామి , మత్స్య కార్పొరేషన్ చైర్మన్ అంద్రాజు చల్లారావు , పురపాలక సంఘం చైర్పర్సన్ బర్రి శ్రీవెంకట రమణ, ఏ యం సి చైర్మన్ గుబ్బల రాధా కృష్ణ, జెడ్‌పిటిసి సభ్యులు బొక్కా రాధాకృష్ణ, తిరుమాని బాపూజీ,యం పి పి మైలాబత్తుల సోనీ, జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, గ్రామ ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అత్యుత్తమ బోధన

విశాలాంధ్ర - పాలకొల్లు: విద్యార్థులకు అత్యుత్తమ బోధన చేయడం ప్రభుత్వ లక్ష్యం అని డిసిఎంఎస్ మాజీ చైర్మన్, వైసీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి యడ్ల తాతాజీ అన్నారు.పాలకొల్లు ఎంఎంకె ఎన్ ఎం హైస్కూల్లో మిడ్ డే మీల్స్ కార్యక్రమంలో శనివారం యడ్ల తాతాజీ పాల్గొన్నారు.ప్రభుత్వ మెనూ ప్రకారం తీపి పొంగలి, పప్పుచారు, ఆకుకూర అన్నం విద్యార్థినీ, విద్యార్థులకు వడ్డించారు. తాతాజి కూడా స్కూల్ పిల్లలతో కలిసి కూర్చొని భోజనం చేశారు.ఈ సందర్భంగా తాతాజి మాట్లాడుతూ నాడు - నేడు ద్వారా 40 ఏళ్ళ విద్యావ్యవస్థను మార్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ దే అని కొనియాడారు. ప్రభుత్వ బడులకు జీవం పోసిన ఘనత వైయస్ జగన్‌కే దక్కుతుందన్నారు. విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకురావడం కోసం రూ. 27 వేల కోట్లు ఖర్చు చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడ్డాల వెంకటసత్యనారాయణ , మాస్టార్లు పి. రాజకుమార్, పి.ధర్మారావు, జి.లక్ష్మినారాయణ, యస్.సత్యవతి, వై.సీ.పి నాయకులు చెన్ను విజయ్, గంటా నరేష్, పాలపర్తి కృపనాథ్, పిల్లా శ్రీను, తృవటపల్లి కృష్ణమోహన్.,దొంగ హరికృష్ణ, షేక్ వలి, కొండా గణేష్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం : అసహాయులను ఆదుకునేందుకు సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జెట్టి గురునాథరావు అన్నారు. స్థానిక అంబికా రెస్టారెంట్ వద్ద కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సినీ నటుడు, అంబికా హొటల్స్ అధినేత ఉక్కుర్తి దుర్గారావు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. కేక్ కటింగ్ అనంతరం పేదలకు దుప్పట్లు, చీరల పంపిణీ కార్యక్రమాన్ని జెట్టి గురునాథరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జెట్టి మాట్లాడుతూ జన్మదినోత్సవాలు, వివాహ వార్షికోత్స వాలు వంటి సందర్భాలలో సమాజ సేవ చేయడం అలవర్చుకోవాలని అన్నారు. పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేసిన దుర్గారావును అభినందించారు. ఈ కార్యక్రమంలో వయో వృద్ధుల సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు సమయమంత్రి రాధాకృష్ణ మూర్తి, లయన్స్ క్లబ్ జిల్లా క్యాబినెట్ మెంబర్ ఉక్కుర్తి సీతారామ్, పలు సంఘాలు, సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

మద్యం తరలిస్తున్న లారీ సీజ్

విశాలాంధ్ర - జీలుగుమిల్లి: లారీలో అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఇ బి సిఐ ఎస్. మణికంఠ రెడ్డి తెలిపారు. శనివారం ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర సరిహద్దు జీలుగుమిల్లి చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఈ మద్యాన్ని గుర్తించినట్లు సీఐ తెలిపారు 6 మద్యం సీసాల ఖరీదు రూ.46 80లు ఉంటుందన్నారు. లారీ డ్రైవర్ గంజి మాల్యాద్రి పై కేసు నమోదు చేసి లారీని సీజ్ చేసి జంగారెడ్డిగూడెం ఎస్ ఇ బి స్టేషన్ కి తరలించినట్లు తెలిపారు.

చింతపల్లి శ్రీనివాస్‌కు సర్జరీ బాధ్యత తీసుకుంటా

- మాజీ ఎమ్మెల్యే శివరామరాజు

విశాలాంధ్ర - ఉండి : ఒక పేద కుటుంబానికి చెందిన చింతపల్లి శ్రీనివాస్ గత కొన్ని రోజులు క్రితం రోడ్డు ప్రమాదానికి గురై ఒక కాలు పూర్తిగా మూడు ముక్కలుగా విరిగినందున కాలు సర్జరీకి సంబంధించిన వైద్యం ఖర్చులు శభాష్ చంద్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో తాను బాధ్యత తీసుకుంటానని మాజీ ఎమ్మెల్యే వేటుకుడి వెంకట శివరామరాజు చింతపల్లి శ్రీనివాస్ కుటుంబానికి భరోసా ఇచ్చారు. శనివారం చింతపల్లి శ్రీనివాస్ నివాసానికి వెళ్లి శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన శివరామరాజు మాట్లాడుతూ శ్రీనివాస్ రోడ్డు ప్రమాదానికి గురి కావడంతో శ్రీనివాస్ కుటుంబం ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులకు గురవుతుందని అందుకు వారి కుటుంబానికి సేవా సంస్థ భరోసాగా ఉంటుందని తెలిపారు. శ్రీనివాస్ కాలు మూడు ముక్కలు కావడంతో మూడు ఆపరేషన్లు పడుతున్నాయని తెలిపారు.శ్రీనివాస్ త్వరగా కోలుకొని జనజీవన ప్రవంతిలో తిరగాలని ఆకాంక్షించారు.

రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన సీఎం

విశాలాంధ్ర- తణుకు: ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని అప్పుల ఊర్లో వచ్చినట్టారని మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ విమర్శించారు. శనివారం కొనాల గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు సంక్షేమం అందిస్తున్నామని చెప్తూ నవరత్నాలు అని చెప్పి

ప్రజలను మోసగిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఎప్పుడు వస్తాయో కూడా తెలియని పరిస్థితిలో ఉన్నారన్నారు. ప్రభుత్వ రంగాల్లో ఉన్నటువంటి ప్రభుత్వ ఉద్యోగులందరికీ కూడా జీతాలు సరైన టైమ్ కి ఇవ్వలేనటువంటి పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం ఉందన్నారు. రాబోయే రోజుల్లో జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపటానికి ప్రజలు ఇప్పటికే సంసిద్ధమై ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి తణుకు మండల అధ్యక్షులు పితాని మోహన్, గ్రామ పార్టీ అధ్యక్షులు పంపన నరసింహమూర్తి,బూత్ కన్వీనర్ సనమండ్ర కిరణ్, పుట్టా మోహన్, గూడపల్లి శ్రీనివాసు,గూడపల్లి నరసింహ మూర్తి, బొర్రా శ్రీను,మెరిపే అమృతరవు, సనమండ్ర శ్రీను,ములగపాటి రామకృష్ణ, శీలి మనోహర్, బొందల వెంకటేసులు, మరియు మండల,గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కరోనా కష్టకాలంలోనూ ఆగని సంక్షేమం

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం: వైకాపా అధికారంలోకి వచ్చిన గత 42 నెలలలోనూ 22 నెలలపాటు కరోనా ఎదుర్కొన్నామని అయినా ఆ కష్ట కాలంలో కూడా జగనన్న సంక్షేమం ఎక్కడ ఆగలేదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు.తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో శనివారం కొత్తగా మంజూరైన లబ్ధిదారులకు పెన్షన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు కాపాడడమే ప్రథమ కర్తవ్యం గా ముఖ్యమంత్రి జగ న్ కరోనాను దీటుగా ఎదుర్కొన్నారన్నస్తు. ప్రతి గ్రామంలోనూ సచివాలయం రైతు భరోసా కేంద్రం ఆరోగ్య కేంద్రం డిజిటల్ లైబ్రరీ పాల సేకరణ కేంద్రాలు వంటి భవనాలు నిర్మించి వైకాపా ప్రభుత్వం ఆస్తులను పెంచిందన్నారు. ఈ సభలో జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ కైకాల శ్రీనివాసరావు, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కొలుకులూరి ధర్మరాజు, పెంటపాడు ఎంపీపీ దాసరి హైమావతి, ఏఎంసి వైస్ చైర్మన్ జామి కృష్ణ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వైకాపా నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు. సభ అనంతరం ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు కొత్తగా పెన్షన్ కార్డులను అందజేశారు.

పాదర్శకంగా అభివృద్ధి పథకాలు

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : అర్హులైన ప్రతి ఒక్కరికీ రాజకీయాలకు అతీతంగా పార దర్శకంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. శనివారం చినతాడేపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ విపక్షాలు ప్రజలకు అందుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నాయన్నారు. ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. డ్రైనేజీలు, రోడ్లు, పంచాయతీల అంతర్గత రహదారులు అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిచ్చుకల రాజారావు. ఎంపిపి పొనుకుమాటి శేషులత, ఎమ్మార్వో అప్పారావు, పంచాయితీ కార్యదర్శులు రవిచంద్ర, రమేష్, మండలంలోని వివిధ గ్రామాల ఎంపి టిసిలు, సర్పంచ్లు, సొసైటి బ్యాంక్ అధ్యక్షులు వైస్ ఎంపిపి రంగబాబు, సచివాల సిబ్బంది. వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - గొల్లప్రోలు : గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాల నందు శనివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. భారతీయ సంప్రదాయం తెలుగు సంస్కృతి ఉట్టిపడే విధంగా విద్యార్థులు వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు. సంప్రదాయ దుస్తులు ధరించి రంగవల్లులు తీర్చిదిద్దారు. భోగి మంటలు వేసి ఆ భోగి మంటల వద్ద విద్యార్థులు, కళాశాల సిబ్బంది డాన్స్‌లు చేస్తూ సందడి చేశారు. అంతేగాక ఘుమఘుమలాడేలా పలు రకాల పిండివంటలు తయారు చేశారు. సంకాంత్రి సంబరాల్లో భాగంగా గంగిరెద్దుల ఆటలు, హరిదాసు కీర్తనలు, ఎడ్లబండ్ల సవారీలతో విద్యార్థులు కేరింతలు కొట్టారు. ఎప్పుడూ ఫ్యాషన్ డ్రెస్సుల్లో ఉండే ఇంజనీరింగ్ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి కనువిందు చేశారు. కళాశాల మహిళ సిబ్బంది, విద్యార్థినులు గోరింటాకు పెట్టుకుని, గాజులు గలగలలాడిస్తూ సంప్రదాయానికి అద్దం పట్టారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్, తూర్పు గోదావరి జడ్పీ వైస్ చైర్మన్ విద్యాసంస్థల అధినేత బుర్రా అనుబాబు, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బుర్రా అనురాధ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండగ అంటే కేవలం వేడుకలు మాత్రమే కాదని, తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలను చాటిచెప్పే మహోత్సవం అని కొనియాడారు. కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పూర్ణకుంభం పలువురు చూపరులను ఆకట్టుకుంటుంది. ఈ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ వైవిఎన్ రాజశేఖర్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది కళాశాల విద్యార్థులు సందడి వాతావరణం నెలకొల్పారు.

గ్రామ నాయకులను అభినందించిన నల్లమిల్లి

విశాలాంధ్ర - అనపర్తి : అనపర్తి మండలం మహేంద్రవాడలో ఇదేమి ఖర్మ- మన రాష్ట్రానికి సంపూర్ణంగా పూర్తి చేసిన గ్రామ నాయకులు, బూత్ ఇన్చార్జెస్, సెక్షన్ ఇన్ చార్జెస్‌లను రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అభినందించారు. శనివారం రామవరంలో ఈ సందర్భంగా పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రామకృష్ణారెడ్డికి శాలువా కప్పి రామకృష్ణారెడ్డి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా తెలుగు రైతు కార్యదర్శి నల్లమిల్లి సుబ్బారెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జ్ వెంకటరెడ్డి, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, చంటి రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతిని ఆనందంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం : సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలని డి.ఎస్.పి సత్యనా రాయణ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో పోలీసుల ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను డి.ఎస్‌పి సత్యనారాయణ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రీడా కారులను పరిచయం చేసుకున్నారు.అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ రానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఎటువంటి జూదాలకు వెళ్ళొద్దని ప్రజలకు సూచించారు. సంక్రాంతి సందర్భంగా కోడి పందాలు,పేకాట, గుండాట జరగకుండా ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. కోడి పందాలు,పేకాట తదితర జూదాలు నిర్వహించినా ఆడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ బాల సురేష్,ఎస్ ఐ సాగర్ బాబు తదితరులు పాల్గొన్నారు .

అంబేద్కర్ అందరివాడు

విశాలాంధ్ర -భీమవరం: అంబేద్కర్ అందరివాడని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. అంబెద్కర్ సెంటర్‌లో అంబెద్కర్ కాంస్య విగ్రహాన్ని నెలకొల్పడానికి చొరవ చూపిన ఎమ్మెల్యేకు ఆయన క్యాంపు కార్యాలయంలో దళిత ఐక్య వేదిక నాయకులు శనివారం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంట సుందర్ కుమార్, పాలపర్తి జోనా, మరపట్ల మునియ్య, గెడ్డం జార్జ్, సాదె మహేష్, గొల్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన జర్నలిస్టుకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రోడ్డు ప్రమాదంలో గాయపడి రాజమండ్రి పట్టణంలో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్ట్ గవరవరం గ్రామానికి చెందిన తప్పెట్ల శ్రీనివాస్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం కొయ్యలగూడెం గ్రామానికి చెందిన విశ్వ బ్రాహ్మణ సంఘం కాత్యాయని పీఠం కార్పెంటర్స్ యూనియన్ సంఘ సభ్యులు రూ.6500 అతని స్నేహితుడు సుబ్రహ్మణ్యం కు అందజేశారు. తలకు బలమైన కావడంతో శ్రీనివాస్ కు సర్జరీ చేయడం జరిగిందని వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడని విషయం తెలుసుకున్న విశ్వబ్రాహ్మణ సంఘం ముందుకు వచ్చినట్టు జవ్వాది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాస రోజు శ్రీనివాస్, దార్ల రాంబాబు, నాని, పెయింటర్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతిని ఆనందంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం : సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలని డి.ఎస్.పి సత్యనా రాయణ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానం లో పోలీసుల ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను డి.ఎస్ పి సత్యనారాయణ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రీడా కారులను పరిచయం చేసుకున్నారు.అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ రానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఎటువంటి జూదాలకు వెళ్ళొద్దని ప్రజలకు సూచించారు. సంక్రాంతి సందర్భంగా కోడి పందాలు,పేకాట, గుండాట జరగకుండా ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు.ఎక్కడైనా కోడిపందాలు నిర్వహిస్తే పోలీసులకు,రెవెన్యూ అధికారుల కు సమాచారం అందించాలని సూచించారు.కోడి పందాలు,పేకాట తదితర జూదాలు నిర్వహించినా ఆడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ బాల సురేష్,ఎస్ ఐ సాగర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రాజవరంలో హౌసింగ్ డే

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండలం కేంద్రం రాజవరం గ్రామంలోని జగనన్న హౌసింగ్ కాలనీలో గృహ నిర్మాణ లబ్ధిదారులతో ఆత్రేయపురం మండల ప్రత్యేక అధికారి ఎంవి రామారావు, ఎంపీడీఓ నాతి బుజ్జి, హౌసింగ్ డిఈ ప్రసాద్, వైస్ గ్రామ సర్పంచి జానా మంగాయమ్మ, ఎక్స్ సర్పంచి కోమలి సత్యనారాయణ సమావేశం నిర్వహించి, గృహ నిర్మాణాలపై అవగాహన కల్పించారు. లే అవుట్‌లో గృహాలు మంజూరు అయ్యి, ఇంకా నిర్మాణాలు ప్రారంభించని వారు వెంటనే ప్రారంభించాలని అన్నారు. ఇప్పటికే గృహాలు నిర్మించుకొని, నివాసం ఉంటున్న వారి గృహాలను చూపించి, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు ఆసక్తి ఉంటే,డ్వాక్రా ద్వారా ఋణ సదుపాయం కూడా కల్పించి, అన్ని విధాలుగా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందనీ, ఇప్పటికే రోడ్డు, కరెంటు, వాటర్ సదుపాయాలు కల్పించడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ వెంకటరెడ్డి, ఏపీయం అప్పలకొండ, పంచాయతీ కార్యదర్శి ధర్మేంద్ర, వీఆర్వో చిన వీరయ్య, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

జనసేన కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలో బత్తుల ఆధ్వర్యంలో జనసేన కార్యాలయం ప్రారంభించారు. సీతానగరం గ్రామంలో స్థానిక ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్ వద్ద బత్తుల బలరామకృష్ణ, వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించారు. శనివారం బత్తుల వెంకటలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బత్తుల వెంకటలక్ష్మి మాట్లడుతూ సీతానగరం మండలంలో నేటి వరకు జనసేన కార్యాలయం లేక పోవడంతో జనసైనికులు, నాయకులు చాలా ఇబ్బంది పడ్డారని అది గుర్తించి ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీ కార్యాలయం స్థాపించాలని ధృడంగా నిశ్చయించుకొని ఈ పార్టీ కార్యాలయం ప్రారంభించడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మట్టా వెంకటేశ్వరరావు, మద్దాల యేసు పాదం, ప్రశాంత్ చౌదరి, సత్తిబాబు, పోసిరత్నం, హరీష్, కిమిడి శ్రీరామ్ మొదలగు వీర మహిళలు, జన సైనికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

12వ డివిజన్‌లో గడపగడపకు ప్రభుత్వం

విశాలాంధ్ర - కాకినాడ సిటీ : ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి శనివారం 12వ డివిజన్ నూకాలమ్మ మాన్యం ప్రాంతంలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మూడున్నరేళ్ళ ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందించిన లబ్ధిని వివరించారు. కౌడ చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తికుమార్, మాజీ మేయర్ సుంకర శివప్రసన్నసాగర్, పలువురు మాజీ కార్పొరేటర్లు, అధికారులు ఆయన వెంట ఉన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సత్వరమే పరిష్కరించాల్సిందిగా అక్కడే ఉన్న అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో పేదల ప్రతి కష్టానికి ఒక్కొక్క పథకం అమలులో ఉందన్నారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ విద్య, వైద్యానికి ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారన్నారు. నిత్యం పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న సీఎం జగన్ వచ్చే ఎన్నికల్లో కూడా మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్లు మీసాల ఉదయ్ కుమార్, పసుపులేటి వెంకటలక్ష్మి, మాజీ కార్పొరేటర్లు నల్లబెల్లి సుజాత, నందం, కర్రీ శైలజ, డిఈ మాధవీ, ఎంహెచ్‌ఓ డాక్టర్ పృథ్వి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తజన సంద్రంలో వాడపల్లి దివ్య క్షేత్రం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమల తిరుపతి వాడపల్లి ఏడువారాల వెంకన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తులతో ఆలయ ప్రాంగణమంతా దద్దరిల్లింది. రాష్ట్ర నలుమూలల నుంచి ఆ ఏడు వారాల వెంకన్న దర్శించుకోవడం కోసం రాత్రి వేళలో సుదూర ప్రాంతాల నుంచి కొంతమంది భక్తులు నడిచి ఆలయానికి చేరుకున్నారు. వివిధ వాహనాలలో మరికొంతమంది భక్తులు గుడికి వచ్చి దర్శించుకోగా విశిష్ట గోదావరిలో ముందుగా పుణ్య స్థానాలు ఆచరించి గుండ్లు కొట్టించుకుని వారి మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారి ఆలయం చుట్టూ ఏడు ప్రదక్షిణాలు చేసి గోవిందా గోవిందా అంటూ ఆలయ ప్రాగణమంతా మారుమరోగిస్తూ స్వామివారిని దర్శించుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాన్ని పూలదండలతో సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, పర్యవేక్షకులు ఎం. రాధాకృష్ణ, శ్రీదేవి, సిబ్బంది రామానుజన్, ఆలయ కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం భాను, ఏపుగంటి కనకారావు, రొట్టె రాజబాబు, ఆలయ అర్చకులు సిబ్బంది ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్న దానం, ప్రసాదాల పంపిణీ, త్రాగునీరు సరఫరా, తాత్కాలిక టెంట్లు, తదితర ఏర్పాట్లు చేశారు. ఆత్రేయపురం ఎస్‌ఐ సిహెచ్ సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది వాడపల్లిలో ట్రాఫిక్‌ను నియంత్రించి ఆలయం ఆవరణలో శాంతిభద్రతలు అదుపు చేశారు.